# ఉగాది వసంతానికి టాంటెక్స్ ఘన స్వాగతం



యూలెస్: ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) ఆధ్వర్యంలో విరోధి నామ ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. డల్లాస్ సరిహద్దులోని యూలెస్ నగరంలోని ట్రినిటీ హై స్కూల్ వెస్ట్‌లో ఈ నెల 4న జరిగిన ఈ ఉత్సవాలకు ప్రవాస తెలుగువారు భారీ సంఖ్యలో హాజరయి, శ్రీ విరోధి నామ సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. నూతన సంవత్సర పంచాంగ శ్రవణంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.



శ్రీలత సూరి, రూప బండ, పద్మ శొంఠి, కళ్యాణి ఆవుల, శారద దవులూరి, లక్ష్మి నాగ్ సూరిభొట్ల సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించి, ప్రదర్శించారు. నవీన్ దలవాయి సమకూర్చి రూపొందించిన ఆడియో సీడీని 'తానా' కార్యదర్శి తోటకూర ప్రసాద్ ఆవిష్కరించి టాంటెక్స్ అధ్యక్షులు శ్రీధర్ కొర్సపాటి, ట్రస్టీ రామ్ యలమంచిలి, 'ఆటా' కో ఆర్డినేటర్ సతీష్ రెడ్డిలకు అందచేసారు. స్వచ్ఛంద శ్రీవల ప్రాశస్త్యాన్ని తెలియచేస్తూ స్థానిక 10వ స్కాట్ మండలి గురించి రాణ్డీ బ్రాడ్షా, వెంకట్ రెడ్డి, శీలంరెడ్డి, కర్రా వెంకట్ ప్రసంగించారు.



ఎన్నెమ్మెస్ రెడ్డి కళ్యాణి సిద్దార్థ, భాస్కర్ రాయవరపు, గాయత్రి, కుమారి దివ్య, కృష్ణ చైతన్య, గిరి తమ వంతు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘ చరిత్రలో మొట్టమొదటి సారిగా సభ్యులందరికీ గుర్తింపు కార్డులు, డల్లాస్ కాలమానంలో ప్రత్యేకంగా రూపొందించిన తెలుగు క్యాలండర్లను నూతన సంవత్సర కానుకగా ఉచితంగా పంపిణీ చేసారు. టాంటెక్స్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ చంద్రశేఖర్ కన్నెగంటి వందన సమర్పణతో వేడుకలు ముగిశాయి.

(నెట్‌డెస్క్): ఉత్తర టెక్సాస్ లోని తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (టాన్‌టెక్స్) ఏప్రిల్ 4న టెక్సాస్, యూలెస్, ట్రినిటీ హైస్కూల్‌లో విరోధినామ సంవత్సర ఉగాదిని వైభవంగా జరుపుకున్నారు. సుమారు వేయి మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంచాంగ శ్రవణంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ పర్యాయం ప్రముఖ సాహిత్యకారులతోను కవులతోను కవిసమ్మేళనం ఏర్పాటు చేశారు. వారి కవితలను కవులు కార్యక్రమంలో చదివారు. శ్రీలతాసూరి, రూపా బందా, సొంటి పద్మ, ఆవుల కల్యాణి, డి.శారద తమ నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా ప్రద ర్శించిన హాస్య నాటిక అందరికీ ఆహ్లాదం కలిగించింది.

సెయింట్ లూయిస్‌లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన నలుగురు విద్యార్థుల మృతదేహాలను భారత్‌కు పంపించటంలో టాన్‌టెక్స్ చేసిన కృషిని టాన్‌టెక్స్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి కొర్రపాటి ప్రశంసించారు. టాన్‌టెక్స్ తరఫున సంస్థ కోశాధికారి బి.శేషారావుకు తానా కార్యదర్శి ప్రసాద్ తోటకూర 700 డాలర్ల చెక్కును సమర్పించారు.

స్థానిక ఎన్నారై రూపకల్పన చేసిన ఆడియో మ్యూజిక్ సిడిని తానా కార్యదర్శి టి.ప్రసాద్ విడుదల చేశారు. మొదటి కాపీని టాన్‌టెక్స్ అధ్యక్షుడు కె.శ్రీధరరెడ్డికి, ఇతర కాపీలను ఆటా, డల్లాస్ సమన్వయకర్త సతీష్ రెడ్డికి, ఎవరెస్ట్ హైట్స్ ఉపాధ్యక్షుడు కిరణ్ మిథానికి టాన్‌టెక్స్ బిఓటి చైర్మన్ రామ్ యలమంచిలికి అందజేశారు. కార్యక్రమంలో రాండీ బ్రాడ్‌షా, వెంకట్ రెడ్డి, శీలం రెడ్డి, కె.వెంకట్ కె.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.